ప్రజాశక్తి
సోమవారం 19 ఆగస్టు 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రిజర్వు స్థలాల అన్యాక్రాంతం

కార్పొరేషన్ ఆదాయానికి, ఆస్తులకు గండి - విద్యా సంస్థల స్థలాల రెన్యువల్‌లో బేరసారాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్ స్థలాలను కబ్జా చేసి విక్రయించుకునేందుకు కొంత మంది రాజకీయ ప్రముఖులు ప్రయత్నిస్తున్నారు. కార్పొరేషన్ ఆస్తులను పరిరక్షించాల్సిన వారే వాటిని బినామీ పేర్లతో పేదలకు కేటాయిస్తున్నట్టు సీన్ క్రికెట్ చేసి మొత్తంగా రూ.కోట్ల విలువైన స్థలాలను తమ వశం చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల మిగులు భూములు విక్రయాలు జరుగుతున్నాయి. నగరంలో 100కి పైగా కార్పొరేషన్‌కు చెందిన రిజర్వు స్థలాలు ఉన్నాయి. వీటిల్లో దాదాపు 40 వరకు అన్యాక్రాంతం అయినట్టు తెలిసింది. ఒక్కో స్థలం గరిష్టంగా 3 ఎకరాలు, కనిష్టంగా 500 గజాల వరకు ఉంటున్నాయి.

గుజ్జనగుండ్ల 2 వేల గజాల స్థలంలో శివాలయం నిర్మాణం పేరుతో కొంత మంది తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో అన్నాక్యాంటిన్ నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రయత్నించగా వైసిపి, టిడిపి వారు అక్రమదారులకు మద్దతు పలకడంతో ఇక్కడ అన్న క్యాంటిన్ నిర్మాణం ఆగిపోయింది. శివాలయానికి మేయర్, అప్పటి ఎమ్మెల్యే మద్దాలి గిరి శంకుస్థాపన చేశారు. పక్కనే మరో వెయ్యి గజాలు ఎటువంటి సొమ్ము చెల్లించ కుండా గ్రామీణ బ్యాంకు వారికి కేటాయించారు. అడవితక్కెళ్లపాడులో 2 వేల గజాల స్థలం ఒక పెట్రోలు బంకుకు అధికారులు అప్పగించారు. దీనికి ఎటువంటి అద్దె లేదు. పలు స్థలాల్లో ప్రార్ధనా మందిరాలు యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. వీటి వెనుక వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్‌కు ఎటువంటి ఆదాయం రావడం లేదు. పొన్నూరురోడ్డులో కొన్ని స్థలాలు ఇలాగే కబ్జా చేశారు. శ్రీనివాసరావుతోట పార్కు స్థలంలో గుడి నిర్మాణం వివాదస్పదంగా మారింది. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కొబ్బరితోటలో మున్సిపాలిటీకి చెందిన 85 సెంట్ల స్థలము ఉంది. ఆ స్థలంలోని కొంత

▶ 2లో

వార్త మెయిన్‌లో

లాంజ్ నుండి స్టేడియంను పరిశీలిస్తున్న కేశినేని శివనాథ్

ఇంటర్నేషనల్ స్టేడియంగా తీర్చిదిద్దుతాం

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్

యానాది కుటుంబాల దుస్థితిపై స్పందన

- ఇళ్ల స్థలాలిచ్చి ఇళ్లిపిస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హామీ
- నేడు పరామర్శకు రాష్ట్రస్థాయి అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

మూడేళ్లపాటు బానిసత్వాన్ని అనుభవించి ఇటీవలే విముక్తులైన యానాది కుటుంబాల సమస్యలపై అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించారు. ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన యానాది కుటుంబాలు జామాయిల్ కలప వ్యాపారి వద్ద కులి పని కోసం

▶ 2లో

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

అఘాయిత్యాలపై నాటక ప్రదర్శనలో విద్యార్థినులు

ప్రైవేటీకరణ ప్రతిపాదనలు లేవు

ప్రజాశక్తితో జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

- 8 లో

హత్యాచారంపై కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి-మంగళగిరి

కలకత్తాలోని ఆర్జికర్ వైద్య విద్యార్థినిపై హత్యాచారం ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సాయంత్రం మంగళగిరిలో రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఎయిమ్స్, ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్, ఎయిమ్స్ ఎంప్లాయీస్ వర్కర్స్ అండ్ యూనియన్, ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి, క్యాండిల్స్ ర్యాలీ చేసి నిరసన తెలిపారు. మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై వైద్య విద్యార్థులు నాటిక ప్రదర్శించారు. మంగళగిరి ఎయిమ్స్ గేట్ నుండి ర్యాలీ ప్రారంభమైంది. అక్కడ నుండి ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. వైద్యులు, ప్రొఫెసర్లు, ప్రజారోగ్య వేదిక నాయకులు మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి డాక్టర్ సురక్షితంగా ఉండాలని, అందుకు గాను వైద్యుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. తాజా ఘటనలో న్యాయం జరిగే వరకూ అత్యవసర సేవలు మినహా అన్నిటిని నిలిపి వేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ వంశీకృష్ణారెడ్డి, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్, సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, జెవి రాఘవులు, వై.కమలాకర్, ఎం.బాలాజీ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, ఎస్.గణేష్, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎన్.నాగేశ్వరావు,

▶ 2లో

పల్నాట వరికే ఓటు

- ధాన్యం సాగు రెట్టింపయ్యే అవకాశం
- బియ్యం ధరలు పెరగడం కారణమంటున్న రైతులు
- ఇతర పంటలకు తెగుళ్లు, సాగర్‌లో నీళ్లూ కారణమే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వాణిజ్య పంటలైన మిర్చి, పొగాకు, పత్తి, మొక్కజొన్న ఇతర పంటలకు అనుకూలమైన భూములు ఉన్న పల్నాడు జిల్లాలో గతంలో వరి సాగు విస్తీర్ణం 80 వేల ఎకరాలు నుండి లక్ష లోపు ఉండేది. మాగాణి సాగులో వస్తున్న నష్టాలు నేపథ్యంలో తిండి గింజల వరకు పండించి ఇతర పంటలపై ఆధారపడేవారు. ప్రస్తుతం బియ్యం ధరలు పెరగడం నాగార్జున సాగర్ జలాశయంలో నీరు పుష్కలంగా ఉండడం కారణం ఏమైనా పల్నాడు జిల్లాలో ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో వరి సాగుపైనే రైతులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. నీటి వనరులున్న రైతులు కాస్త ముందుగానే నారు పెంచి ప్రస్తుతం నాట్లు వేస్తుండగా నాగార్జున సాగర్ జలాలపై ఆధారపడిన రైతులు వరి మడులు సిద్ధం చేసుకుంటున్నారు. అధిక శాతం మంది రైతులు ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న జెజిఎల్ 384 రకం విత్తన వంగడాలు కోసం ఎదురు చూసి దొరక్కపోవడంతో అవే రకం వంగడాలు ఇతర ప్రాంతాల నుండి తెచ్చి మొలక రాక నష్టపోయిన రైతులూ ఉన్నారు. రైతులకు జెజిఎల్ 384 రకం సాగుపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న నేపథ్యంలో ఆ రకం మొగ్గు చూపుతున్నారు. కానీ ఆ రకం విత్తనాలు రైతులకు

▶ 2లో

సంతగుడిపాడు గ్రామంలో నాట్లు వేస్తున్న కూలీలు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి మేజర్ న్యూస్: కొత్త బస్టాండ్ సెంటర్ లో గుర్తు తెలియని మగ వ్యక్తి మతి చెంది నట్లు ఆదివారం మంగళగిరి పట్టణ పోలీసులు తెలిపారు. అతని వయసు సుమారు 40 నుంచి 45 ఏళ్లు ఉండవచ్చు. ఎవరైనా మృతి చెందిన వ్యక్తిని గుర్తిస్తే సమాచారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ 8688831354 కు తెలియజేయాలని పట్టణ పోలీసులు కోరారు.

రిజర్వు స్థలాల అన్యాక్రాంతం

(మొదటి పేజీ తరువాయి)

భాగంలో రిజర్వాయర్ నిర్మిస్తున్నారు. పక్కనే విద్యుత్ సబ్ స్టేషన్‌కు నిర్మాణంకు స్థలం కేటాయించారు. దాదాపు 65 సెంట్లు ఖాళీగా ఉండటంతో ఈ స్థలంలో అనధికారిక నిర్మాణాలు మౌఖిక ఆనుమతిచ్చారు.

వైసిపిలో కీలక నేత తమ అనుయాయులకు సెంటు మూడు లక్షలకు కట్టబెట్టారు. బినామీ పేర్లతో ఇళ్ల స్థలాలు ఇప్పించి ఈ భూమిని మొత్తంగా కాజేసేందుకు వ్యూహరచన చేశారు. ఇక్కడ గజం 50 వేలు ధర ఉంది. ప్రభుత్వ విలువలో కొంత రిబేటు ఇచ్చి తక్కువ ధరకు స్థలాలు విక్రయించేందుకు ఎత్తుగడ వేశారు. గుంటూరులోని విలీన గ్రామాల్లో కూడా భూకబ్జాలు పెరుగుతున్నాయి. అంకిరెడ్డిపాలెం, పొత్తూరు ప్రాంతాల్లో కబ్జా చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. శారదాకాలనీలో మిగులు భూములను కొంత మంది ఇటీవల విక్రయించుకున్నారని తెలిసింది. అలాగే గోరంట్లలో తూర్పు బజారులో ఉన్న వాటర్ ట్యాంకుకు 300 మీటర్ల దూరంలో నిర్మాణాలు, గృహ సముదాయాలు ఉండకూడదనే మున్సిపల్ చట్టాలకు తిలోదకాలిచ్చి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటీవల కొన్ని అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చారు. ఈ ప్రాంతంలో నిర్మించిన రేకుల షెడ్డులకు మౌఖిక అనుమతులు ఇవ్వడం కూడా చర్చనీయాంశంగా మారింది. అరండల్‌పేటలో 600 గజాల స్థలంలో నగరంలో హోర్డింగ్స్ ఏజెన్సీకి ఇవ్వడాన్ని టిడిపి,వైసిపి కార్పొరేటర్లు వ్యతిరేకించినా పట్టించుకునే వారే లేరు.

నగరంలో జరుగుతున్న అవినీతి అక్రమా లపై అధికార, ప్రతిపక్ష పార్టీల సీనియర్ నాయకులు కుమ్మక్కు అవుతుండటంతో దిగువ స్థాయి నాయకులు ఏమీ చేయలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో శ్యామలానగర్, ఎస్‌విఎన్ కాలనీలో రెండు విద్యా సంస్థలకు చెందిన స్థలాలు లీజు రెన్యూవల్ వ్యవహారం టిడిపి, వైసిపి నేతల మధ్య పంచాయితీ జరుగుతోంది. విద్యా సంస్థల తరుపున టిడిపి నేతలు వైసిపి నేతలతో బేరసారాలు చేస్తున్నారు. టిడిపి అధికారంలో ఉండి కూడా లీజు పక్కాగా చెల్లిస్తున్న విద్యా సంస్థల రెన్యువల్ చేయించుకునేందుకు వైసిపి నేతలతో బేరాలుచేయడాన్ని టిడిపి ద్వితీయ శ్రేణి నాయకులు తప్పుబడుతున్నారు.

హత్యాచారంపై కొనసాగిన నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఎం.నాగేశ్వరావు, ఎ.జయరాజు, ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎయిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ర్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు పి.మహేష్ మాట్లాడుతూ వైద్యులపై దాడులకు, హత్యాయత్నాలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. కొన్నిసార్లు రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం చేస్తున్న డాక్టర్లు, ప్రధానంగా మహిళ వైద్యులపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడానికి ప్రభుత్వాలు కఠిన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విజయ హెల్త్ కేర్ టెస్ట్ ఫౌండర్ స్వాతిగౌడ్, టి.కిరణ్, యు.శ్రీనివాసరావు, కె.శివరాం బాబాజి పాల్గొన్నారు.

కరుణాంతరంగం కరుణశ్రీ కవిత్వం

ప్రజాశక్తి-గుంటూరు

కరుణశ్రీ కవిత్వం కరుణాంతరంగం అని ప్రముఖ సాహితీవేత్త యర్రగుంట్ల పాణిరావు అన్నారు. గుంటూరు అమరావతి సాహితీ మిత్రులు ఆదివారం బ్రాడీపేటలోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాహిత్య సభలో పాణిరావు కరుణశ్రీ కవిత్వం గురించి సోదాహరణగా ప్రసంగించారు. కరుణకు పెద్దపీట వేసిన కవి అని, సున్నితమైన భావాలకు తగిన లలితమైన భాష ఆయన సొంతమని అన్నారు. బుద్ధ దయను, పేద పూజను, కుంతీ కుమారి దిగులను, వృక్ష సంపద నైజాన్ని జనరంజక శైలిలో అనేక కావ్యాలు రచించారని కొనియాడారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో 'ఈ మాసం కవి'గా కోసూరి జయసుధ (ఏలూరు) పాల్గొని వివిధ అంశాలపై వినిపించిన కవితలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఫేస్ బుక్ 'అమరావతి సాహితీ మిత్రులు' గ్రూపులో మూడు నెలలపాటు నిర్వహించిన వచన కవితల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కోసూరి జయసుధ, డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల సుధా మైథిలికి సంస్థ పక్షాన రావి రంగారావు, డాక్టర్ టి.సేవాకుమార్, పాణిరావు, పూసపాటి మొదలైన వారు పురస్కారం అందచేశారు. పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన 'దేశం ఎటు పోతున్నది' అనే అంశం మీద కవితా పఠనంలో పూసపాటి కృష్ణ సూర్య కుమార్, చల్లా సత్యవతి, బండికల్లు జమదగ్ని, శరకణం కనకదుర్గ, షేక్.కాసింబి, సూర్యదేవర రవికుమార్, ధనుంజయరెడ్డి, మైథిలి, గోలి హనుమచ్ఛాస్త్రి, వక్కలగడ్డ వెంకటేశ్వరరావు, బలభద్రపాత్రుని ఉదయ శంకర్, సదాశివన్, మస్తాన్, సోమేపల్లి వీరాంజనేయులు, ఈపూరు వెంకటరెడ్డి కవితలు వినిపించారు. 'నిక్కచ్చి కవిత' సత్కారానికి ఎంపికైన గోలి హనుమచ్ఛాస్త్రిని సత్కరించారు.

కవులను సత్కరిస్తున్న రావి రంగారావు, పాణిరావు తదితరులు

అవోపా ఆధ్వర్యంలో పేదలకు పెన్షన్లు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవోపా కార్యాలయంలో ఆదివారం అవోపా అధ్యక్షులు కె.వి.బ్రహ్మం అధ్యక్షతన 108 మంది పేదలకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ పొట్టి గోవర్ధన్ పాల్గొన్నారు. ప్రతి నెల రూ.500ల చొప్పున 108 మందికి పెన్షన్ ఇవ్వడం, వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వడం అభినందనీయ మని అన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రూ.54వేలు పెన్షన్‌కు విరాళం అందచేశారు. అలాగే, శివ ఇంజి నీరింగ్ అధినేత మట్టుపల్లి శ్రీనివాస్‌శరన్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దాన గుణానికి మారుపేరని, అవోపా ద్వారా విద్యవైద్యం అందిం చడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మెడిసిన్ చదివే ఒక పేద విద్యార్థికి ఐదు సంవత్సరములు ఫీజులు చెల్లిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊటు కూరి నాగేశ్వరరావు, కార్యదర్శి రాధాకష్ణయ్య, ట్రెజరర్ మహంకాళి శ్రీని వాసరావు, మద్ది సాయి రమేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యుల, దాతలు

విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ నిత్యవసరాలు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

పాత మంగళగిరిలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో రెండు నిరుపేద కుటుంబాలకు ఆదివారం నిత్యా వసర సరుకులను పంపిణీ చేశారు. గుంటూరుకు చెందిన బూరెల రత్తయ్య, మంగళగిరి రత్నాల చెరువు చెం దిన నాట కం బసవయ్య, కటకం రాఘవమ్మ దంపతులకు నిత్యా వస రాలను అందజేశారు. కార్యక్రమంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్, సభ్యులు తాళ్ల చెంచిరెడ్డి, కాటూరి శ్యామ్ జి. జైలక్ష్మి పాల్గొన్నారు

పల్నాట వరికే ఓటు

(మొదటి పేజీ తరువాయి)

అందజేయడంలో ప్రభుత్వ విఫలమైందని రైతులు పెదవి విరిస్తున్నారు.

మరోవైపు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ విత్తన వంగడాలు సాగు చేసుకోవాలని చెబుతున్నప్పటికీ ఆ విత్తనాల సాగు పట్ల అవగాహన లేకపోవడం మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడం వంటి కారణాలతో రైతులు జెజిఎల్ 384 రకం విత్తనాల కోసం ఇప్పటికీ ఎదురు చూస్తుండగా మరికొంత మంది స్వల్పకాలిక రకాల నార్లు పోస్తున్నారు.

పల్నాడు జిల్లాలో మిర్చి, పత్తి, పొగాకు రైతులు మొక్కజొన్న ఎక్కువగా పండించేవారు. కొన్నేళ్లుగా మిర్చిలో తామర, బొబ్బర తెగులు, పత్తిలో గులాబీ రంగు పురుగు, మొక్కజొన్న కత్తెర పురుగు ఆశించడంతో ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో కొంత నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వరి సాగు పైనే దృష్టి పెట్టారు. సాధారణంగా రైతులు జూన్ మొదటి వారం నుండి దుక్కులు దున్నడం జులైలో వరి నార్లు పోసి ఆగస్టు చివరి నాటికి నాట్లు కూడా వేస్తారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడం నాగార్జున సాగర్ జలాశయానికి వరద నీరు కూడా ఆలస్యంగా రావడంతో రైతులు నార్లు ఆలస్యంగా పోస్తున్నారు. సెప్టెంబర్ వరకు నాట్లు వేసుకోవడానికి అవకాశం ఉండడంతో రైతులు పనుల్లో నిమగ్నమవుతున్నారు.

బియ్యం ధర పెరగడంతో వరిసాగుపై మక్కువ..

రెండేళ్ల బియ్యం ధరలు అమాంతం పెరిగిపోవడం వరి సాగు చేపట్టక పోవడంతో రైతులు సైతం క్వింటాళ్ బియ్యాన్ని రూ.6 వేలు నుండి రూ 6.5 వేలు వరకు కొనుగోలు చేశారు. అంతకుముందు బియ్యం ధరలు క్వింటాళ్ ధర రూ.4-4500 వరకు ఉండేవి. బియ్యం ధరలు పెరగడంతో అదే స్థాయిలో ధాన్యానికి మద్దతు ధర దక్కుతుందని రైతులు వరి సాగుపై మరింత ఆసక్తిగా ఉన్నారు. గతేడాది పల్నాడు జిల్లాలో సుమారు వాగులు బావులు బోర్లు కింద జిల్లా వ్యాప్తంగా 30 వేల ఎకరాలు వరి సాగు చేశారు.

ప్రత్యామ్నాయ వంగడాలపై అపోహాలు వద్దు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ. మురళి

జెజిఎల్ 384 విత్తనాల సాగుకు రకానికి అలవాటు పడిన రైతులు ఆ రకం విత్తనాలు కొరత ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ విత్తనాలు సాగు చేసుకోవాలని సూచించాం. ప్రత్యామ్నాయ వంగడాలపై అపోహాలు వీడాలి. సాధారణంగా జులై మొదటి వారం నుంచే రైతులు వరి నారుమడులు సిద్ధం చేసుకుని ఆగస్ట్ చివరి వరకు వరినట్లు వేస్తారు. అయితే ఈసారి ఇప్పటివరకు వర్షాలకు కాస్త ఆలస్యంగా కురిసాయి. ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటి లభ్యత ఆశించిన మేర ఉన్నాయి. ఆయా పైర్లకు కావల్సిన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

ఖమ్మం నుండి తెచ్చిన విత్తనాలు మొలక రాలేదు..

ఎన్. వెంకటేశ్వరరెడ్డి, వి.రెడ్డిపాలెం.. రొంపిచర్ల మండలం

జెజిఎల్ 384 రకం విత్తనాలు రాష్ట్రంలో కొరత వల్ల కొంతమంది రైతులం తెలంగాణ నుండి కొందరం రైతులం 30 కిలోల టిక్కీ రూ.2 వేలు పెట్టి కొన్నా. బిల్లులు లేవు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక, కావాల్సిన విత్తనాలు దొరక్క వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ప్రత్యామ్నాయ విత్తనాలు నారు పోస్తున్నా.

పడిగాపులు కాసి తెచ్చుకున్నా

గుడిపల్లి సుబ్బయ్య.. సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం.

ఇద్దరు కుమార్తెలకు వివాహం చేసిన దగ్గర నుండి వారు వృత్తి రీత్యా ఏ ప్రాంతంలో ఉన్నా పండించిన ధాన్యం బియ్యం పట్టించి పంపేవాడిని. రెండేళ్లుగా నీటి లభ్యత లేక వరి సాగు చేయకపోవడంతో బియ్యం కొనుగోలు చేసుకోవాల్సి వచ్చింది. జెజిఎల్ 384 రకం కోసం 4 రోజుల పాటు రోజు ఉదయాన్నే వెళ్లి పడిగాపులు కాసి తెచ్చుకున్నాను.

పిడుగురాళ్లలో మహిళ దారుణ హత్య

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన నల్ల మేకల సైదమ్మ(50) ఆదివారం గేదలు మేపేందుకు పొలం వెళ్లి సాయంత్ర మైనా ఇంటికి రాకపోవడంతో కుమారుడు కొండలు, భర్త కాసులు వెతుకుతూ పొలం దగ్గరకు వెళ్ళగా సైదమ్మ మృతి చెంది ఉండడాని గమనించారు. సైదమ్మ తలపై గాయాలు పెద్ద కర్రతో గొంతు నిలిమి సైదమ్మను హత్య చేశారని తెలిపారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా పట్టణ సీఐ వెంకట్రావు సంఘటన స్థలం వద్దకు చేరుకొని హత్య జరిగిన ప్రదేశాన్ని మృతదేహాన్ని పరిశీలి ంచారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించనున్నట్లు తెలియజేశారు. భూవివాదమే సైదమ్మ హత్యకు కారణమని, ఆమె చెల్లెలు పేరమ్మకు మధ్య భూవివాదం ఉంటోందని ఈ నేపథ్యంలోనే హత్య జరిగి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - దుర్గి : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన దుర్గిలో మాచర్ల వైపు వెళ్లే పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు మేరకు.. పుల్లలచెరువు మండలం సాతులూరు గ్రామానికి చెందిన కంచిపోగు వెంకటేశ్వర్లు పత్తి కొనుగోలు చేసేందుకు కొన్ని రోజులుగా తమ గ్రామస్తులతో కలిసి దుర్గిలో ఒక అద్దె భవనంలో ఐస్ మిల్లు వద్ద ఉంటున్నాడు. ఆదివారం బైకుపై బస్టాండ్ నుంచి వారు ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా వాహనం అదుపుతప్పి పల్టీలు కొట్టాడు. దీంతో అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. ఆ సమయంలో మాచర్ల ఎమ్మెల్యే జలకంటి బ్రహ్మారెడ్డి దుర్గి నుంచి మాచర్ల వెళ్తుండగా సంఘటనా స్థలంలో దిగి క్షతగాత్రుడిని పరిశీలించి 108 వివాహనాకి సమాచారమిచ్చారు. అరగంటైనా వాహనం రాకపోవడంతో ఎస్ఐ సుధీర్‌కుమార్ తమ వాహనంలో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అరగంట పాటు చికిత్స పొందిన అనంతరం మృతి చెందాడు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న క్షతగాత్రుడిని సొంతవాహనంలో ఆస్పత్రికి తరలించిన ఎస్ఐని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అభినందించారు.

పట్టుబడిన వాహనాల వద్ద పోలీసులు

198 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ద్విచక్ర వాహనాలకు తగిన అనుమతి పత్రాలు లేకుండా నడిపితే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని నల్లపాడు సిఐ వంశీధర్ తెలిపారు. శనివారం ఆకస్మికంగా నిర్వహించిన నాకా బంది కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టా ఎటువంటి పత్రాలు లేని, మైనర్‌లు డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను 198 పట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌లో వాహనాలను ఉంచారు. ఈ సంబంధిత వాహనదారులకు భారీగా జరిమానా విధిస్తున్నట్టు తెలిపారు. అలాగే వాహనదారులకు, మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇక మీదట ప్రతివారం నాకా బంది నిర్వహిస్తామన్నారు. ఇక మీదట భారీ జరిమానాలు విధిస్తామని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు శిక్షకు గురవుతారని తెలిపారు. తనిఖీల్లో ఇద్దరు అదనపు ఎస్పిలతో పాటు డిఎస్‌పిలు, సిఐలు పాల్గొన్నారు.

సర్పంచి భర్తపై దాడి అమానుషం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

78వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున కారంపూడి పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణకు వచ్చిన కారంపూడి సర్పంచ్ రామావత్ ప్రమీల భాయ్ భర్త తేజా నాయక్‌పై టిడిపి వర్గీయులు కులం పేరుతో దూషించి దాడికి పాల్పడడం అమానుషమని పిడిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన గాయపడిన సర్పంచి దంపతులను నరసరావుపేటలోని ప్రయివేటు ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేజా నాయక్‌ను కులం పేరుతో దూషించి, చెంపలపై కొట్టి దాడికి పాల్పడ్డ టిడిపి వర్గీయులు గోరంట్ల నాగేశ్వరరావు, తుపాకుల చిన్న రత్తయ్య వారి అనుచరులను తక్షణమే అరెస్ట్ చేసి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ల గడిచినా అంటరానితనం పోలేదన్నారు. రిజర్వేషన్ ద్వారా సర్పంచ్ అయినా రోడ్డుపై నిలబెట్టి, ఆమెను, ఆమె భర్తను కులం పేరుతో దూషించడం సిగ్గు చేటన్నారు. ఆదివాసి మహిళ సర్పంచ్ రామావత్ ప్రమీల భాయ్, ఆమె భర్త తేజ నాయక్ లకు న్యాయం చేయాలని నిర్లక్ష్యం చేస్తే పిడిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. పరామర్శలో పిడిఎం నాయకులు రామకష్ణ, వెంకటేశ్వరరావు ఉన్నారు.

అలమటిస్తున్న ఉపాధి కార్మికులు

కూలి డబ్బుల కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద ఇటీవల ధర్నా

ప్రజాశక్తి పెదకూరపాడు

పనులు లేని కాలంలో గ్రామాల నుండి వలసలను నిరోధించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పురుడు పోసుకుంది. ఈ చట్టం రావడానికి వామపక్ష ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున అప్పటిలో ఉద్యమాలు నిర్వహించాయి. ఈ చట్టం వల్ల వేసవికాలంలో ఉన్న గ్రామాల్లోనే ఉపాధి లభిస్తుంది. చిన్న, సన్న కారు రైతులు, వ్యవసాయ కార్మికులకు జాబు కార్డు ఇచ్చి పనులు కల్పిస్తున్నారు. పనులు ద్వారా లభించిన నగదు కుటుంబ ఖర్చులకు, ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు.

శనివారం బిల్లులు

సోమవారం నుండి శనివారం వరకు ఉపాధి పనులు జరుగుతుంటాయి. హాజరైన వారి జాబితా తయారు చేస్తారు. ప్రతి శనివారం బిల్లులు చట్ట ప్రకారం నమోదు చేస్తారు. బిల్లులు నమోదు చేసిన తర్వాత 15 రోజుల్లో చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. లక్షల రూపాయలు జీతాలు తీసుకునే వారికి మాత్రం పాలకులు, ప్రతినెల మొదటి వారంలో చెల్లిస్తున్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు చేసిన పనిని బట్టి 250 నుంచి 300 రూపాయలు గరిష్ఠంగా చెల్లిస్తారు. నెలలు తరబడి వారికి బిల్లులు బ్యాంకు ఖాతాలో జమకాక ఇబ్బందులకు గురవుతున్నారు. కుటుంబ అవసరాలకు సైతం అప్పులు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉందని ఉపాధి కూలీలు ఆవేదన చెందుతున్నారు. ప్రతి నెల 1వ తేదీన డ్వాక్రా పేమెంట్లు, ఇతర పేమెంట్ల చెల్లించడానికి తీవ్ర అసౌకర్యంగా ఉందంటున్నారు.

పెదకూరపాడుకు రూ.3 కోట్ల బకాయి

పల్నాడు జిల్లాలో మే 20వ తేదీ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు బిల్లులు రావలసి ఉన్నది. 1257 ఎఫ్ టి ఓ ల ద్వారా నాలుగు లక్షల 39వేల 395 మంది పని చేశారు. వీరికి 51 కోట్ల 23 లక్షల రూపాయలు రావాల్సి ఉంది. వీటికోసం కూలీలు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని బెల్లంకొండ మండలంలో 57 ఎఫ్ టి ఓ ల ద్వారా 12,875 మందికి ఒక కోటి 38 లక్షల 50 రెండువేల 116 రూపాయలు రావాల్సి ఉన్నది. క్రోసూరు మండలంలోని 40 ఎఫ్ టి ఓ ద్వారా ఒక కోటి 92 లక్షల 66,215 రూపాయలు పెండింగ్ ఉన్నాయి. అచ్చంపేట మండలంలో 53 ఎఫ్ టి ఓ ల ద్వారా 19816 మందికి రెండు కోట్ల పన్నెండు లక్షల 44 వేల 678 రూపాయలు రావాల్సి ఉన్నది. అమరావతి మండలంలో 120 ఎఫ్ టి ఓ ద్వారా 15,294 మందికి ఒక కోటి 86 లక్షల 99 వేల 708 రూపాయలు పెండింగ్ ఉన్నాయి. పెదకూరపాడు మండలంలో 74 ఎఫ్.టి.ఓ ల ద్వారా 26,756 మందికి మూడు కోట్ల 11 లక్షల 19,470 రూపాయలు కూలీల ఖాతాలలో జమ కావలసి ఉన్నది. ఈ బిల్లులను రాష్ట్రస్థాయిలో గ్రామీణాభివద్ధి కమిషనర్ లాగిన్ నుండి నిధులు రావలసి ఉంది. నిధులు రిలీజ్ అయితే నేరుగా కూలీల ఖాతాలో జమవుతాయి. వెంటనే బిల్లులు చెల్లించాలని ప్రజాసంఘాల నాయకులు కూలీలు పాలకులను, అధికారులను కోరుతున్నారు

ఆలస్యానికి అపరాధ రుసుము

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రవిబాబు

ఉపాధి హామీ కూలీలకు పనులు చూపించడంలో వైఫల్యం చెందితే అధికార యంత్రాంగం రోజులవారీగా కూలీల ఖాతాలో నగదు జమ చేయవలసి ఉంటుంది. పని చేసిన తర్వాత బిల్లులు 15 రోజులు లోపు తప్పనిసరిగా వారి ఖాతాలలో నగదు జమ కావాలి. లేనిపక్షంలో బిల్లులతో పాటు అపరాధ రుసుము కింద అదనపు నగదు కూలీల ఖాతాలలో జమ చేయాలని చట్టం చెబుతుంది. బిల్లులతో పాటు అపరాధ రుసుమును కూడా వెంటనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల ఖాతాలో జమ చేయాలని పల్నాడు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంజి మాల రవిబాబు డిమాండ్ చేశారు.

బిల్లులు జమ కాక తీవ్ర ఇబ్బందులు

ఉపాధి పని చేసిన డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గు ర వు తు న్నా ము ని పెదకూరపాడు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి భాష్యం సాంబశివరావు తెలిపారు. వర్షాలు కురుస్తుండడంతో పనులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాలవలు రావడంతో పనులు చేయటానికి ఆటంకంగా మారిందన్నారు. వ్యవసాయ పనులు కూడా ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదన్నారు. వెంటనే రావలసిన నగదును ఖాతాలో జమ చేయాలని సాంబశివరావు కోరారు.

6000 రావాల్సి ఉంది

ఉపాధి కూలీ చేసిన పనులు ఇంకా 6000 రూపాయలు రావాల్సి ఉన్నదని పెదకూరపాడు గ్రామానికి చెందిన చొప్ప నాగేశ్వరరావు తెలిపారు. ఒకవైపు బిల్లులు రాకపోవడం, మరొకవైపు పనులు లేకపోవడం తో తీవ్రంగా ఆర్థిక సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.

ప్రకటన

నా క్లయింట్ -- యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, గుణదల, అశోక గార్డెన్ వీథి, డోరు నెం.48-4-19/1రు కాపురస్థులు మెడబలిమి శౌరయ్య గారి కుమార్తె మెడబలిమి ఆనంద మేరి గారి సంజాయిషీ పొంది, యావన్మందికి తెలియచేయునది ఏమనగా నా క్లయింట్ తాలూకు స్థిరాస్తి--గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ డి.నెం.40-2ఎ1రు దాఖలా య.0-28ట్లు శేరీ మెరక భూమికి సంబంధించి ఒరిజినల్ లింకు దస్తావేజులు నెం. 677/2019 (యస్.ఆర్.ఓ. మందడం), నెం.7094/2015 (యస్.ఆర్.ఓ.నరసరావుపేట) నెం.8103/2015ర్లు (యస్.ఆర్.ఓ నరసరావుపేట)ర్లు గాగల దస్తావేజులను నా క్లయింట్ స్వగ్రామమైన పల్నాడుజిల్లా, నరసరావుపేట మండలం, రావిపాడు గ్రామము వెళ్లి తిరుగు ప్రయాణంలో నరసరావుపేట వచ్చి పల్నాడు బస్టాండు సెంటర్‌లో దిగి జిరాక్సు తీయించుకొని మెయిన్ బస్టాండుకు సర్వీసు ఆటోలో మెయిన్ బస్టాండుకు వచ్చుచుండగా మార్గంమధ్యలో పోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు దస్తావేజులను పయోగించి ఎవరైనా ఎట్టి అన్యాక్రాంతములు చేసిననూ అవి ఏమియు చెల్లవనియూ మరియు సదరు డాక్యుమెంటును ఉపయోగించి ఎవరైనా ఏదైనా లావాదేవీలు జరిపినచో అట్టివారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని ఈ ప్రకటన మూలంగా తెలియచేయడమైనది. సదరు డాక్యుమెంటు దొరికిన వారు క్రింది చిరునామాకు 10రోజులలోపుల తెలియపరచగలరు. సదరు డాక్యుమెంటు దొరికనవారు మాకు గాని, మా క్లయింటుకు గాని అందజేసినచో తగిన బహుమతి ఇవ్వబడును.

అడ్వకేట్

చిరునామా:
యమ్.హెచ్.వి.డి.కుమార్
న్యాయవాది,
డోర్‌నెం.6-10-22, యమ్.ఎ.యమ్. వీధి,
కొత్తపేట, విజయవాడ యన్.టి.ఆర్.జిల్లా,
ఫోన్ : 6305406215

NOTICE

IN THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT: AMARAVATHI
CMA.No.440 of 2024

Between:-
Bathini Pavan Rajesh, S/o. Guravaiah, R/o. D.No.33-55-29, 1st Lane, Opp: Lane of Andhra Bank, Sree Nagar,Pichayya Nilayam, Kurnool Road, Ongole Post & Mandal Ongole, Prakasam District. ...Appellant
AND
Smt. Nalabolu Ramya @ Bathini Ramya,W/o. B.Pavan Rajesh, presently residing at D.No.13-68, Pappu Bazzar, Vinukonda (Po & Md),Guntur District ... Respondent

Please take notice that the appellant herein has filed the CMA.No.440 of 2024 on the file of High Court of AP at Amaravathi, aggrieved by the Order and Decree dated 07-12-2023 passed in HMOP.No.71 of 2022 on the file of the Principal Senior Civil Judge, Narasaraopet. In the said matter, you are arrayed as sole respondent. The said case is pending and the Hon'ble High Court posted the matter to 20-08-2024 for hearing. Hence take notice and make your appearance in the above matter either in person or thorough your counsel for the next date of hearing on 20-08-2024, failing which the matter will be determined in your absence.

// BY ORDER OF THE HONB'BLE HIGH COURT OF AP, DATED 23-07-2024 IN CMA.No.440 of 2024 //

G. PADMAVALLI, KATTA VIJAY, Advocates, D.No.5-70-37/A, Brodipet 6/20, Guntur-2. Cell No: 94401 44441

జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

750 మంది ఉద్యోగాలకు

ప్రజాశక్తి-మాచర్ల

అత్యంత వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే జాబేమేళా నిర్వహించినట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాబేళాను ఆయన ప్రారంబించి మాట్లాడారు. పిల్లల భవిష్యత్ కోసం

విద్యార్థినికి ఉద్యోగనియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి చదివిస్తున్నారని, అయితే ఉద్యోగ అవకాశాలు లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేందుకు కార్పోరేట్ సంస్థలను ఇక్కడరు రప్పించి. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో నాగార్జునసాగర్ వద్ద విమానాశ్రయం నెలకొల్పి టూరిజం అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ నిచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు శ్రీకృష్ణ దేవ రాయలు సహకారంతో పల్నాడు లో పరిశ్రమలు నెలకొల్పి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు వచ్చిన సంస్థల యాజమాన్యాలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాబ్‌మేళాలో నిరుద్యోగులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. 60 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం 1200 మంది యువత పాల్గొనగా 750 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో రవితేజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ గోనుగుంట్ల శ్రీకాంత్, జూలకంటి గౌతమ్‌రెడ్డి, సూరె యలమంద తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున కొండలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండ ను ఆదివారం భారీగా పర్యాటకులు సందర్శించారు.స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు వివిధ లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహా స్తూపం, అశ్వమేధ శాల,స్నానాల గట్టు, బోధి వృక్షంను సందర్శించారు. పర్యాటకులు భారీ సంఖ్యలో నాగార్జున కొండను సందర్శించడంతో లాంచీల ద్వారా రూ.93,000 ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

వ్యవసాయ కూలీ పనులు వదిలి

'సన్నాయి' మోత మోగిస్తున్న ఆదిలక్ష్మి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నేటి ఆధునిక యుగంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయం ఇలా అన్నీ రంగాలలో మహిళల పాత్ర ఎంతో కీలకంగా మారింది. కానీ, పురుష ఆధిపత్యం కొనసాగుతున్న సన్నాయి కళలో ప్రావీణ్యం సాధించడమే కాకుండా ఆ కళలో రాణిస్తూ మగ వారికి ధీటుగా నిలుస్తున్న బొమ్మలాపురం ఆదిలక్ష్మిపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

నరసరావుపేట మండలం ఇక్కుర్రుకి చెందిన ఆదిలక్ష్మిని తల్లిదండ్రులు గుంటూరుకు చెందిన బొమ్మలాపురం నాగారాజుకు ఇచ్చి 26 ఏళ్ల క్రితం వివాహం చేశారు. ఆ రోజుల్లో సరైన ఉపాధి అవకాశాలు లేక భర్తతో

భర్త నాగారాజుతో కలిసి సాధన చేస్తూ కుమారుడు మణికంఠకు, బంధువుల పాపకు శిక్షణ ఇస్తున్న ఆదిలక్ష్మి

కలిసి స్వగ్రామం వచ్చిన ఆదిలక్ష్మి, తోటి మహిళలతో వ్యవసాయ కూలీ పనులకు వెళుతుండేది. నాగరాజు అప్పటికే సన్నాయి కళాకారుడు. ఈ క్రమంలో బ్యాండ్ మేళం రావడంతో సన్నాయి కళకు కొంత ఆదరణ తగ్గినప్పటికీ ఆ వాయిద్యం పట్ల మక్కువ ఉన్నవారు లేకపోలేదు. సన్నాయి కళాకారుడైన భర్తకు దక్కుతున్న గౌరవం, కూలీ పనులకు వెళ్లి తను పడుతున్న కష్టం బేరీజు వేసుకున్న ఆమె, సన్నాయి వాయిద్యం నేర్చుకోవాలని ఉందన్న ఆలోచనను తన భర్తకు చెప్పింది. సమాజంలో మహిళల పట్ల నెలకొన్న వివక్ష నేపథ్యంలో ఒక అడుగు వెనక్కు వేసింది. ఒక వైపు కుటుంబ బాధ్యతలు, పిల్లల పోషణ చూసుకుంటూ భర్త ప్రోత్సాహంతో భర్త వద్దే సరదాగా సాధన మొదలు పెట్టి 5 ఏళ్లలో మంచి విద్వాంసురాలుగా ప్రావీణ్యం సంపాదించింది. కుల వృత్తిగా ఉన్న కళను ఒంట బట్టించుకొని భర్తకు వృత్తి పరంగా, కుటుంబ పరంగా పదిహేనేళ్లుగా చేదోడు వాదోడుగా నిలిచారు. వివాహాలు. శుభకార్యాల వేడుకలలో, ఉత్సవాలలో సన్నాయి వాయించే ఆమె ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది. భర్త నాగరాజు, తమ్ముడు,మరిది, ఇతర కుటుంబ సభ్యు లతో కలిసి ఆమె సన్నాయి వాయిస్తుండటం ప్రజలను ఆకట్టుకుంది. కుల వృత్తిని భర్తను గౌరవిస్తూ సన్నాయి విధ్వంసురాలిగా రాణిస్తున్న ఆమె కృషిని కొనియాడుతూ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. కుల వృత్తులను చిన్న చూపు చూస్తున్న వారు చాలా మంది వాటిని వీడుతున్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏ వృత్తిలోనైనా రాణించవచ్చని చెప్పడమే కాదు నిరూపించారు ఆదిలక్ష్మి.

కులవృత్తిపై ఆధారపడి ఉపాధి కోసం నిలబడిన ఆదిలక్ష్మిని చూసి మహిళలు స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆయా వృత్తులలో మహిళలు రాణిస్తూ ప్రావీణ్యం సాధించి కుటుంబంలో పురుషులతో పాటు సమానంగా ఉపాధికి అండగా ఉండాల్సిన అవసరం నేటి కాలంలో చాలా అవసరం. అంతరించి పోతున్న ఇటువంటి కళను ఆదరించాల్సిన అవసరం కూడా ఉంది. మహిళలు అనే చిన్న చూపు లేకుండా ప్రాధాన్యత ఇవ్వాలి. తమిళనాడు తరహా దేవాలయాలలో సన్నాయి మేళం వాయించే విధానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. ఆయా ఉద్యోగాలలో మహిళలకు అవకాశం కల్పించాలి. ప్రతిభ కలిగిన పురుషులకే కళా రంగాలలో శిక్షణ ఇస్తున్నారు. మహిళలకు కూడా శిక్షణ ఇప్పించి కులవత్తులతో రాణించే అవకాశం కల్పించాలి.

ఒక శుభకార్యంలో సన్నాయి వాయిస్తున్న ఆదిలక్ష్మి

కుల వృత్తిని దైవంగా భావించా

ఆదిలక్ష్మి, సన్నాయి విద్వాంసురాలు

ప్రతి ఒక్కరూ తాము చేస్తున్న వృత్తిని దైవంగా భావించడం సహజం. అటువంటిది మా కుల వృత్తిలో రాణిం చడం గొప్పగా భావిస్తున్నా. మొదట్లో నన్ను హేళన చేసిన మా కుటుంబ సభ్యులే నేడు భుజం తట్టి ప్రోత్స హిస్తున్నారు. ప్రముఖుల శుభకార్యాలలో సన్నాయి వాయిస్తున్న నా పట్ల చూపుతున్న ప్రత్యేక ఆదరాభిమానాలు మరు వలేను. అన్నమాచార్య కీర్తనలు, ముత్తుస్వామి దీక్షితార్, రామదాసు, త్యాగరాజ కీర్తనలు కొత్త సినిమా పాటలను సన్నాయి వాయిస్తున్నా. ఖాళీ సమయంలో కొత్త కీర్తనలు నేర్చుకుంటున్నాను. రామే శ్వరంలో పూజా కార్యక్రమాలలో కీర్తనలు వాయించా. కులవృత్తిని వంశ పారపర్యంగా కొనసాగిం చాలన్న లక్ష్యంతో 10వ తరగతి చదువుతున్న తమ కుమారుడు మణికంఠకు కూడా రెండేళ్లుగా సన్నాయిలో శిక్షణ ఇస్తున్నా.

నాయీ బ్రాహ్మణులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

బొమ్మలాపురం నాగరాజు, సన్నాయి విద్వాంసులు

నాయీ బ్రాహ్మణులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. కులవృత్తులను వీడలేక అంతరించిపోతున్న కళను బ్రతికించాలని అంతంత మాత్రమే ఆదాయాలు ఉన్నప్పటికీ, దీనిపై మక్కువతో పాటు డిగ్రీలు బిటెక్ చేసిన ఎంతో మంది యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదుర్కోవడం చూసి తమ కుమారునికి నేర్పిస్తున్నా. కుటుంబ సభ్యులమే బృందంగా ఏర్పడి తమిళనాడు, తిరుపతి, తెలంగాణ ఇతర రాష్ట్రాలలో ఎంతో మంది ప్రముఖుల శుభకార్యాల్లో డోలు, సన్నాయి మేళం వాయించాం.

సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం పల్నాడు జిల్లా శాఖ సమీక్ష సమావేశం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏఎన్ఎం-2 బ్యాచ్ వారి యొక్క క్రమబద్ధీకరణ విషయంపై వారి ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం కోసం ఆదివారం నరసరావుపేట ప్రకాష్ నగర్ లోని శ్రీ తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు స్వర్ణ చిన రామిరెడ్డి ఎఎన్ఎం-2 సంఘ కన్వీనర్ లింగమ్మ పాల్గొన్నారు. ఎఎన్ఎం 2 లు 2007,2008, 2009, 2010వ సంవత్స రంలో నియామక ఉత్తర్వులు పొంది పి హెచ్ సి , సబ్ సెంటర్‌లో అప్పటినుండి వారు కన్సాలిడేటెడ్ జీతం మీద పనిచేస్తున్నా రన్నారు. రూ 21 వేలు వేతనంతో ప్రయాణ ఖర్చులు క్లీనిక్ మెయింటినెన్స్ ఖర్చులు భరి స్తున్నారన్నారు.17 ఏళ్ళ నుండి పని చేస్తూ రెగ్యులర్ కోసం ఎదురు చూస్తూన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1420 మంది ఉండగా పల్నాడు జిల్లాలో 42మంది ఉన్నారని, వారికి ఏ విధమైన రవాణా భత్యాలు, డి.ఎ ఇతర అలవెన్స్‌లు మినిమం టైం స్కేల్ ,ఇంక్రిమెంట్లు , సంపాదిత సెలవులు ఏమీ లేకుండా ఏళ్ల తరబడి పని చేస్తున్నారన్నారు. రిటైర్మెంట్ కు దగ్గరగా ఉండి చాలీచాలని జీతంతో వారు బతకడం కష్టంగా ఉంటుందన్నారు. కరోనా సమయంలో అనేక మంది కరోనా బారిన పడి మరణించారని కొంతమంది వైద్యానికి కూడా డబ్బులు లేక వైద్యం చేయించుకునే స్థోమత లేక మరణించారని మరణించిన వారికి మట్టి ఖర్చులు చెల్లించలేదన్నారు. వారికి డిప్యుటేషన్ కింద, వర్క్ అడ్జస్ట్మెంట్ కింద 100,200 కిలోమీటర్ల దూరం విధులకు వెళుతున్నారన్నారు. ఏఎన్ఎం-2 లను క్రమ బద్ధీకరణ చేసి మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి మహిళ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ చుక్క వెంకటేశ్వర్లు, బండి సంపూర్ణ ,లింగమ్మ , మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో బదిలీ కోసం రైతులకు బాధలు

- విధుల నిర్వహణలో నిర్లక్ష్యం - అద్దెకుండే గది నుండే కార్యకలాపాలు
- రైతుల పట్లా దురుసు ప్రవర్తన -పశు వైద్యుల తీరుపైనా అభ్యంతరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :

విధుల్లో చేరి ఏడాదిన్నర దాటినా ఇంత వరకు పొలాల్లో అడుగు పెట్ట లేదు.. రైతుల మొహమూ చూడలేదు.. ఎవరైనా రైతు సలహా కోసం ఫోన్ చేసి అడిగితే చెప్పకపోగా దురుసుగా మాట్లాడుతున్నారని రొంపిచర్ల మండల వ్యవసాయ శాఖాధికారి విజయభాస్కర్‌పై రైతులు ఆరో పిస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఆయన తీరులో ఏం మార్పు లేదని అంటున్నారు.ఏడాదిన్నర క్రితం నెల్లూరు నుండి ఇక్కడికి ఆయన బదిలీపై వచ్చారు. నరసరావుపేట మండలం లింగంగుంట్లలోని కళ్యాణ మండపంలో ఓ గది అద్దెకు తీసుకొని ఆయన ఉంటున్నారు. సాగుకు సంబంధించి పత్రాలపై రైతులకు అధికారి సంతకం అవసరమైతే వారు నేరుగా ఆయన గదికి వెళ్లాల్సిందే. విజయభాస్కర్ విధుల్లో చేరినప్పటి నుండి ఇదే పరిస్థితి. ఇక, కార్యాలయానికి ఆయన ఎప్పుడు వస్తారనే విషయమై సమాచారమే ఉండదు. ఎన్నికలకు ముందు ఆయన్ను బదిలీ చేయడంతో రైతులు సంతోషపడ్డారు. అయితే, ఎన్నికల అనంతరం మళ్లీ ఇక్కడికే అదే స్థానానికి ఆయన్ను మరోసారి నియమించారు. ఇక్కడ పని చేయడం ఇష్టం లేకనే, తమకు అందుబాటులో లేకుండా ఇబ్బంది పెడితే బదిలీ చేస్తారేమోనని విజయభాస్కర్ ఎదురు చూస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

'యూజ్ లెస్ ఫెలో.. ఫోన్ పెట్టెయ్..'

ఈ విషయం ఇలా ఉంటే, పశువైద్యుల తీరుపైనా రైతులు విమర్శలు చేసున్నారు. పశువైద్యుల తీరుపైనా రైతులు ఆగ్రహంగా ఉన్నారు. పశుపోషకులకు మండల పశు వైద్యాధికారి అందుబాటులో ఉండక పోవడంతో ఓ పాడిరైతు నేరుగా జిల్లా స్థాయి అధికారికి ఫోన్ చేసి సమస్యను చెప్పారు. సమస్య పరిష్కరిసామని సమాధానం చెప్పిన ఆయన, పది రోజులైనా పట్టించుకోలేదు. దీంతో సదరు పాడిరైతు మరోసారి ఆ అధికారిని ప్రశ్నించగా 'యూజ్ లెస్ ఫెలో.. ఫోన్ పెట్టె

సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గ్రామసభ

గ్రామసభలో మాట్లాడుతున్న ఎస్ఈ ఉమామహేశ్వరరావు

- ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు సమస్యలు ఏకరువు పెట్టిన రైతులు
- లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతామన్న అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా రూరల్ గ్రామం ఖాజీపేటలో ఆదివారం గ్రామసభ జరిగింది. స్థానిక కమ్యూనిటీ హాలు వద్ద నిర్వహించిన గ్రామసభలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణతో పాటు ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈ ఎస్.మల్లిఖార్జున, అధికార బృందం పాల్గొన్నారు. ఇరిగేషన్ దుగ్గిరాల డిఈ ఎన్వికె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో తొలుత కొలకలూరు, ఖాజీపేట, హాఫ్‌పేట, తంగెళ్లమూడి గ్రామ రైతులు మాట్లాడారు. దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు వద్ద మెయిన్ కెనాల్ నుంచి నీరు బ్రాంచ్ కెనాల్‌కు రాకుండా డ్రాఫ్ట్ కట్టారని, దానిని తొలగించాలని రైతులు కోరారు. తంగెళ్ళమూడికి చెందిన రైతులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రమదానం చేసి కాలువలు బాగు చేసుకుంటున్నా, చుక్క నీరు కూడా అందటంలేదన్నారు. 4 వేల అడుగుల ట్యూబ్ ద్వారా ఇంజన్ల సాయంతో నీటిని తరలించటం భారంగా ఉందన్నారు. కొమ్మమూరు కెనాల్ వ్దద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి, సాగునీటని అందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. హాఫ్‌పేటకు చెందిన రైతులు మాట్లాడుతూ గత్యంతరం లేని పరిస్థితిలో మురుగు కాల్వ నీటిని ఇంజన్లసాయంతో పంటలకు ఉపయోగిస్తుంటే, భూమి సౌడుబారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాజీపేట గ్రామానికి చెందిన రైతు ముసలయ్య మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో ఉన్న చంద్రమౌళి వాగు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయటం ద్వారా కొలకలూరు, ఖాజీపేట, హాఫ్‌పేట, తంగెళ్లమూడి రైతులకు సాగునీటి కష్టాలు తప్పుతాయని అధికారుల దృష్టికి తెచ్చారు. ఎంపిటిసి కాలిశెట్టి ఫణికుమార్ మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారుల మెతక వైఖరి కారణంగా ప్రతిఏటా రైతులు సాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. కంఠంరాజు కొండూరు, చిలువూరు రైతులు దిగువకు నీరు రాకుండా అడ్డుకుంటుంన్నారని, అదేమని ప్రశ్నిస్తే ఇరిగేషన్ అధికారులే ఈ పరిణామాలను ప్రోత్సహిస్తున్నట్లు బహిరంగంగానే చెబుతున్నారని ఎస్ఈ ఉమామహేశ్వరరావు దృష్టికి తెచ్చారు.

రైతుల సమస్యలపై అధికారులు ఏమన్నారంటే...

గ్రామసభ ద్వారా రైతులు లేవనెత్తిన సమస్యలపై ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉమామహేశ్వరరావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ సాగునీటి సమస్య పరిష్కరించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. చిలువూరు, కంఠంరాజుకొండూరు, కొలకలూరు 1, 2, 3 బ్రాంచిలపై మోటీర్లను తొలగించామన్నారు. మెయిన్ కెనాల్ ద్వారా నీటిని సమృద్ధిగా విడుదల చేస్తున్నామని, లాకుల వద్ద లస్కర్లు పర్యవేక్షించాల్సి ఉందని అన్నారు. అయితే తెనాలి డివిజన్‌లో 210 మంది లస్కర్లు ఉండాలని, కేవలం 38 మంది మాత్రమే ఉన్నారన్నారు. తాత్కాలికంగానైనా లస్కర్లను ఏర్పాటు చేసి సమస్యను అధిగమిస్తామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. ఐదువేల ఎకరాల ఆయకట్టు ఉంటే లిఫ్ట్ఇరిగేషన్ ప్రతిపాదించవచ్చునన్న ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారని, నాలుగు గ్రామాలకు సంబంధించి అంతకు మించే సాగు విస్తీర్ణం ఉంటుందన్నారు. సంబంధిత అధికారుల ద్వారా రైతుల ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తేవాలని, ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ఇతరులను ఇబ్బంది కలిగించటం సరికాదన్నారు. ఇరిగేషన్ ఈఈ ఎస్.మల్లిఖార్జున మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. డిఈ ఎన్వికె ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా దిగువకు నీరు రాకుండా ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించామన్నారు. రైతులు ప్రతిపాదించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటు ఏపిఐడిసి పరిధిలోని అంశమని, వారికి విషయాన్ని నివేదిస్తామన్నారు. రైతు సమస్యలపై స్పందించి గ్రామసభ ద్వారా రైతులతో మాట్లాడిన అధికార బృందానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఇ వెంకటేశ్వరరావు, రూరల్ సిఐ బి.శ్రీనివాసరావు, ఎస్ఐ కోటేశ్వరరావు, ఆర్ఐ వి.జాన్, విఆర్వోలు, విఆర్ఎలు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నీటి విడుదలను పరిశీలిస్తున్న తహశీల్దార్, ఈఈ

రైతుల సాగునీటి కష్టాలకు తెర

పట్టించుకోని ఎఇ బదిలీ - నీటివిడుదల పరిశీలించిన తహశీల్దార్, ఈఈ

రైతుల సాగునీటి కష్టాలకు ఎట్టకేలకు తెరపడింది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం సాగునీరు విడుదల చేయటం, ఆదివారం మళ్లీ క్షేత్రస్థాయిలో నీటి విడుదలను అధికారులు పరిశీలించటం రైతులకు కొంత ఊరటనిచ్చింది. సాగునీరు అందటం లేదని హాఫ్‌పేట వద్ద రైతులు శనివారం రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ హామీ ఇచ్చిన నేపథ్యంలో ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా స్పందించాయి. దిగువకు నీరు రాకుండా పెనుమూలి, కొండూరు, చిలువూరు ప్రాంతాల్లో ఉన్న అడ్డంకులను తొలగించి, హైలెవెల్ ఛానెల్ నుంచి నీటిని విడుదల చేశారు. నీటి విడుదలను తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఇరిగేషన్ ఈఈ ఎస్.మల్లికార్జున పరిశీలించారు. అప్పటికే కాల్వ నుంచి ఇంజన్ల ద్వారా నీటిని తరలించటాన్ని గమనించిన అధికారులు వాటిని తక్షణమే తొలగించాలని విఆర్వోను ఆదేశించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు చెప్పిన విధంగా హైలెవల్ చానల్‌కు సాగునీటి విడుదల చేశామన్నారు. రైతుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చిన ఎఇ విద్యావతిని అధికారులు బదిలీ చేశారని, ఆమె స్థానంలో ఎఇగా వెంకటేశ్వరరావును నియమించారని తెలిపారు. రైతులు సంయమనం పాటించాలని, అధికారులకు సహకరించాలని కోరారు. కాల్వల్లో నీటిప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని రైతులు కూడా సమిష్టిగా తొలగించుకోవాలన్నారు. కాల్లల్లో ఇంజన్లు పెట్టి నీటిని తరలించటం సరికాదన్నారు. నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతుందని, అందరికీ సమృద్ధిగా నీరు అందుతుందని అన్నారు. దిగువ ప్రాంతానికి కూడా సాగునీరు అందేలా రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ యంత్రాంగం పర్యవేక్షింస్తుందన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా అధికారుల దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వి.జాన్, రైతులు పాల్గొన్నారు.

కాల్వలో నిలిచిపోయిన మురుగు నీరు, వ్యర్థాలు

మురుగు.. దుర్గంధం.. నిలువలేక పోతున్నాం

ప్రజాశక్తి-తెనాలి

మురుగు పారదు... వ్యర్థాలు తొలగించరు... దోమల తీవ్రత.. పందుల స్వైర విహారంతో అల్లాడుతున్నాం... అంటూ చినరావూరు రైల్వే స్టేషన్ వెనుక వైపు ప్రజలు వాపోతున్నారు. చినరావూరు రైల్వే స్టేషన్ వద్ద నుండి ఐటిఐ కళాశాలకు వెళ్లే మార్గంలో మన్నవ రాజ కిషోర్ స్మృతి వనం వద్ద మురుగు కాల్వ దుర్భరంగా ఉంది. కాల్వలో వ్యర్థాలు మేటవేసి, నీటి పారుదల నిలిచింది. మురుగు పారుదలకు ఏర్పాటు చేసిన తూములు చిన్నవిగా ఉండడంతోపాటు మరమ్మతులకు గురయ్యాయి. ఫలితంగా మురుగు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దోమల తీవ్రత పెరిగింది. పందులు, పాముల సంచారం పెరిగింది. చెత్తను సైతం కొందరు వ్యక్తులు కాల్వ అంచున పడేస్తున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో పంట కాల్వగా చిన్నదిగా ఉండేదని, ప్రస్తుతం కాల్వ పెద్దది కావడం వలన సమస్య మరింత జటిలంగా మారుతోందని అంటున్నారు. వాస్తవానికి గతంలో టిడిపి హయాంలో ఈ కాల్వను జగ్గడిగుంటపాలెం నుండి ఐటిఐ కళాశాల వరకు నిర్మించారు. తదుపరి వైసిపి ప్రభుత్వంలో కాలువ పనులు నిలిచిపోవడంతో సమస్య తీవ్రమైంది.

వచ్చే ఖరీఫ్‌కూ ఇబ్బంది లేకుండా సాగునీరు

ప్రజాశక్తి-దుగ్గిరాల

వచ్చేఏడాది ఖరీఫ్‌కు కూడా సాగునీరు అందిస్తామని జల వనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ బి.రాంబాబు అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో డెల్టా చివరి భూముల వరకు నీరు అందుతున్నాయో లేదో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో పరిశీలించేందుకు ఆయన ఆదివారం కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ దుగ్గిరాల పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు నీటి సమస్య ఉండదని, ప్రాజెక్టులన్నీ నిండుగా ఉన్నాయని చెప్పారు. రాబోయే ఖరీఫ్ కూడా 48 టీఎంసీల నీరు నిల్వ ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. కృష్ణా పశ్చిమ డెల్టాకు రాబోయే వేసవిలో రూ.4 వేల కోట్లతో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాల్వల్లో నీరు ఎక్కువగా ఉన్నాయని, కాల్వ గట్లు ఎక్కడ బలహీనంగా ఉన్నాయో పరిశీలించి వేసవిలో పటిష్ట పరుస్తామని చెప్పారు. నీరు ఎక్కువగా ఉన్నాయని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుతున్నామని, అవసరమైన ప్రాంతాలకు వారాబందీ అమలు ద్వారా డెల్టా చివరి భూములకూ సాగునీరు అందిస్తామని అన్నారు. ప్రస్తుతం కృష్ణా పశ్చిమ డెల్టాలో 38 మంది లస్కర్లు ఔట్‌సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్నారని, ప్రభుత్వం అనుమతిస్తే ఇంకా ఎక్కువగా సిబ్బందిని తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎఇ ఉమామహేశ్వరావు ఈఈ ఎస్.మల్లికార్జునరావు, డిఈ ఎన్‌కెవి ప్రసాద్, హై లెవెల్ ఛానల్ ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

డెల్టా కాల్వలను పరిశీలిస్తున్న చీఫ్ ఇంజినీర్ తదితరులు

డిఎస్సీ అభ్యర్థులకు 21న ఉచిత అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీకి పోటీపడుతున్న అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు ఎమ్‌డి గయానుద్దౌలా, టిఎస్ఎన్ఎల్ మల్లేశ్వరరావు, ఎస్కే అహ్మద్ హుస్సేన్ ఆదివారం తెలిపారు. స్థానిక కొత్తపేటలోని ఎన్జీవో కళ్యాణమండపంలో ఈనెల 21న సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు సదస్సు ఉంటుందన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు పరీక్ష విధానం, చదవాల్సిన పుస్తకాలు, సమయపాలన వంటి మెలకువలు వివరిస్తారని పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన అభ్యర్థులకు 160 పేజీల ఎడ్యుకేషన్ సైకాలజీ మెటీరియల్ ఉచితంగా అందిస్తారని, డీఎస్సీ పరీక్షకు ఇది ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఐతానగర్ ఎర్రబడి సెంటర్ వద్ద మేకల అనసూయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంబిరెడ్డి మాట్లాడుతూ పాడి, పంట రైతులకు రెండు కళ్లులాంటివని అన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట దెబ్బతింటే పాడి మీదైనా ఆధారపడి కుటుంబాన్ని పోషించుకోవచ్చని రైతు ఆశతో ఉంటాడని చెప్పారు. అలాంటి పాడి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పశువుల ధరలు, ఎండుగడ్డి, పచ్చిగడ్డి, తవుడు, ధాన ధరలతో పాటు పశువులకు సరఫరా చేసే ఔషధాలు ధరలు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. పాడి రైతులు గ్రూపులుగా ఏర్పడి ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వేజెండ్ల తబిత మాట్లాడుతూ గత 15-20 ఏళ్ల నుండి కౌలు వ్యవసాయంతో పాటు పశు పోషణ చేస్తున్న తమకు వాటి పోషణకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మన్యం శ్యామ్‌బాబు మాట్లాడుతూ గోకులం, మినీ గోకులం స్కీంల కింద షెడ్లు, దోమతెరలు కోసం సబ్సిడీ, సబ్సిడీయేతర సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్ మార్తమ్మ, జి.అరుణ, ఎం.ప్రకాష్, ఎ.సరోజిని, జి.సునీత, టి.ఝాన్సి పాల్గొన్నారు.

20 వేల ఎకరాల్లో పొగాకు సాగుకు పొలాలు సిద్ధం

- ఆర్థికభారంతో కౌలు రైతులు
- పంటపై ఆశలు, ఆందోళనలు

సాగుకు సిద్ధం చేసిన పొలం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలో చిలకలూరిపేట పరిసర ప్రాంతాల్లో పొగాకు పంట విత్తడం ప్రారంభమైంది. భారీగా బర్లీ పొగాకు సాగు పెరిగింది. గతేడాది ఈ బర్లీ పొగాకు దిగుబడి, ధరలు రైతుకు అనుకూలమైంది. దీనికి గతంలో వేసిన పంటలే కారణంగా ఉంటోంది. గత మిర్చి పంటకు చివర్లో తెగుళ్ళు పెరిగి, దిగుబడి తగ్గి రేట్లు లేక పోవడమూ, సంవత్సరం చివర్లో వచ్చిన తుఫాన్ దెబ్బకు మిర్చి, పత్తి దిగుబడి లేక పోవటమూ వల్ల పొగాకు సాగుకు డిమాండ్ పెరిగింది. దానికి తోడు పోయిన సంవత్సరం చివరిలో తుఫాన్ తరువాత డిసెంబర్, జనవరి మొదట్లో వేసిన పోగాకుకు మంచి దిగుబడి, రేట్లు వచ్చింది. దీంతో మండల స్థాయిలో ఏ సంవత్సరమూ లేనివిధంగా సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. గతంలో 500 వందల ఎకరాల దాటని పొగాకు సాగు సుమారుగా 15 నుండి రెండువేల ఎకరాల్లో సాగుకు సిద్ధపడుతున్నారు.

రైతుల ఆశలు, ఆందోళనలు

వాతావరణం అనుకూలంపోయినా గాలిపాటుగానైన పండుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పురుగు, తెగుళ్ళ మందులు సిఫార్సు మేరకు మాత్రమే వాడాల్సి ఉందంటున్నారు. పోయిన ఏడాది ఎకరాకు 16, 18 క్వింటాలు దిగుబడి అయ్యి బర్లీ పొగాకు కిలో రూ.160 నుండి 180 వరకు విక్రయాలు ఉన్నాయని, అలాగే దిగుబడులు, రేట్లు పెరుగుతాయనే ఆశలు ఉన్నాయంటున్నారు. ఇదే అదనుగా భూయజమానులు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కౌలు, బ్యారన్ లీజులకు ఒక్కసారిగా ధరలు పెంచుతున్నారన్నారు. ప్రస్తుతానికి ఒక ఎకరాకు రూ.30 నుంచి 35 వేలు దాకా పలకడం విచారమన్నారు. పైగా పొగాకు గాక మరో పంట వేసే అవకాశం ఉండదంటున్నారు. పొగాకు సాగు కోసం ఈ పొలాలను ఖాళీగా పెడతామని రైతులంటున్నారు.

గతేడాదిలో సాగు..

గత యాడాది ఖర్చులతో పోల్చుకుంటే, ఈ సంవత్సరం కౌలు సుమారుగా రూ.20వేలు ఉండే కౌలు రూ.35వేలకు పెరిగింది. గత ఏడాది రేట్లు ఉంటే కాస్త ఉరటగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ పంట సుమారుగా 120 నుంచి 140 రోజులు వరకు ఉంటుంది. పంట వేసిన 60 రోజుల తరువాత మొదటి కోతగా అడుగులు కొస్తారు. ఆ తరువాత ప్రతి 15, 20 రోజులకొకసారి 3,4 కోతలు కోస్తారు.

బ్యాంకు రుణాలు ఇప్పించండి

ఈ ఏడాది సుమారు ఎకరాకు 15, 17 క్వింటాలు దిగుబడి వస్తోందని వ్యవసాయశాఖ అధికారులు స్పందించి ఘప్రత్యేకంగా పొగాకు రైతులకు బ్యాంకురుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని రైతులు కోరుతున్నారు. కౌలు రైతులకు ప్రభుత్వపరంగా వచ్చే రుణాలు, బీమా, పెట్టుబడులు ఇతర ప్రయోజనాలను నేరుగా వారికే అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పొగాకు పంటకు సంబంధించిన దిగుబళ్ళు, చీడ పీడల, తేగుళ్ల నివారణ తదితర అంశాలపై ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరారు.

పుస్తకాలు ఇస్తున్న జిల్లా అటవీ శాఖాధికారి పోతురాజు

గ్రంథాలయంలో పచ్చదనం - పరిశుభ్రత

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో పచ్చదనం పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీ శాఖాధికారి పోతురాజు విచ్చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.ఎనిమిది వేలు విలువైన నిరుద్యోగులకు ఉపయోగకరమైన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను మానవత స్వచ్ఛంద సంస్థ వారు గ్రంథాలయానికి బహుకరించారు. నల్లపాడులోని ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థులు పాల్గొని గ్రంథాలయ ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, సెక్రెటరీ కొరిటిపాటి సతీష్, ప్రెసిడెంట్ పావులూరి శ్రీనివాసరావు, పౌరగ్రంధాలయ శాఖ ఉపసంచాలకులు సిహెచ్.దీక్షితులు, గ్రంథాలయాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - అమరావతి

ఎన్‌హెచ్ఎం స్కీం, కంటివెలుగు ప్రాజెక్టులో పని చేస్తున్న తమకు గతేడాది మార్చి నుండి జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా 250మందికి గాను 108మంది ఎంపిక చేశారన్నారు. ఏపీ సిఓఎస్‌లో విధులు నిర్వహించడానికి అప్పటి ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పని భారం పెరిగినప్పటికీ కష్టనష్టాలకు ఓర్చి విధులు నిర్వహిస్తున్నామన్నారు. గత మార్చి నుండి జీతాలు అందక అర్థాకలితో పస్తులుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైన తమ గోడును పట్టించుకొని సకాలంలో జీతాలు విడుదల చేసి, ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు.

శిల్పారామంలో భరతనాట్య ప్రదర్శన

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డులోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన భరతనాట్యం కనువిందు చేసింది. గుంటూరుకు చెందిన మంజునాథ నాట్యక్షేత్రం కళాకారులతో గీతనృత్యం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ ఆర్.మనోజ్ఞ అండ్ ప్రదీప్, శిల్పారామం ఏఒ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నాదెండ్ల

చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామంలో ఉన్న తేనే అంకమ్మ తల్లి, కాటి అంకమ్మ తల్లి అమ్మవార్లను చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం దర్శించుకున్నారు. ఏర్పాటు చేసిన ప్రత్యేకపూజలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల టిడిపి పార్టీ నాయకులు

సంతకాలు సేకరిస్తున్నదృశ్యం

పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కోసం సంతకాలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైలుకి, రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ కల్పించాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరారు. ఆదివారం వారు రైలుకు హాల్ట్ కల్పించాలని సంతకాల సేకరణ చేపట్టారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లింగంగుంట్ల, పెదకూరపాడులో ఉద్యమంలా నిర్వహించారు. దీనికి ప్రజలు, చిరు వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ రేపల్లె సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలు పెదకూరపాడులో గతంలో హాల్ట్ ఉండేదని, ప్రస్తుతం ఆ రైలు పెదకూరపాడులో హాల్ట్ ఎత్తేశారని వాపోయారు. రైల్వే రికార్డుల ప్రకారం పెదకూరపాడు రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్‌కు రోజుకు సగటున 125 మంది ప్రయాణిస్తున్నారని, మళ్లీ ఆ రైలుకి హాల్ట్ కల్పించాలని కోరారు. మేకల శ్రీకాంత్, సారెకుక్క ఎర్ర నాగేశ్వరరావు, సిహెచ్ నాగేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్ లంకమోడుకు చెందిన మత్స్యకారిణి దేవి(25) ఆదివారం మృతి చెందారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు తాళ్లపల్లి గ్రామ సర్పంచి పసుపులేటి బ్రహ్మానాయుడు, టిడిపి సీనియర్

నాయకులు గుండాల శ్రీనివాస్ యాదవ్, సత్తిబాబు, జనసేన పార్టీ స్థానిక అధ్యక్షుడు రాహుల్ మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. అలాగే ఆ కుటుంబ సభ్యులకు రూ.ఐదువేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం సర్పంచి పసుపులేటి బ్రహ్మానాయుడు మాట్లాడుతూ మృతిరాలి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్తానన్నారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. నివాళులు అర్పించిన వారిలో టిడిపి, జనసేన నాయకులు ఎరుపల్లి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, పవన్‌కుమార్ ఉన్నారు.

ఫైళ్ల దహనం వైసిపి కుట్రే : ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి-వినుకొండ

గత అయిదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు బయటపడకుండా ఉండేందుకే వైసిపి పలుఫైళ్లను దహనం చేస్తోందని వినుకొండ ఎమ్మెల్యే జీవీ.ఆంజనేయులు ఆపార్టీపై ధ్వజమెత్తారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక దస్త్రాల కాల్చివేత నుండి ధవళేశ్వరంలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాల దహనం వరకు ముమ్మాటికీ వైసీపీ కుట్ర దాగి ఉన్నాయన్నారు. గత పాపాలకు సాక్ష్యాధారాలు దొరక్కుండా చేయాలనే ఇలా బరి తెగిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రభుత్వ కార్యాలయాల్లో దస్త్రాలు తగలబెట్టేస్తుండడంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు, సంబంధిత శాఖల మంత్రులకు ఆయన

విజ్ఞప్తి చేశారు. ఫైళ్లు కాల్చినంత మాత్రాన చేసిన తప్పులు చెరిగిపోతాయనుకోవడం వైసీపీ నేతల భ్రమే అని దుయ్యబట్టారు. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు కాగితాలకు సంబంధించి భూవ్యవహారాల్లో వారి దారుణాలు వెలుగుచూడకూడదనే వైసీపీ పెద్దలు, కొమ్ముకాస్తున్న అధికారులు కుట్ర చేసినట్లు కనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాలకు సంబంధించిన భూపరిహారాల్లో వైసీపీ నేతలు బందిపోట్లలా దోచేశారని, నకిలీ రైతుల పేరిట రూ.కోట్లు దండుకున్నారని వాటన్నింటినీ ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పక బయట పెడతామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన దగ్గర్నుంచి ఇలానే ప్రతిశాఖలో ఆధారాలు, ఫైళ్లు ధ్వంసం చేయాలనే కుతంత్రాలను అడ్డుకుంటామన్నారు. ఫైళ్ల ధ్వంసంలో ప్రమేయమున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పటిష్టనిఘా, భద్రత ఏర్పాటు చేయాలని, అంతర్గత విచారణల మేరకు అనుమానమున్న వాళ్లను ముందస్తు నిర్భంధాల్లో ఉంచాలని, మాజీ మంత్రులు సహా ఏ స్థాయి వ్యక్తులున్నా చట్టం ముందు నిలబెట్టాలని, ఇప్పటి వరకు జరిగిన ఫైళ్ల దహనం కేసులన్నింటినీ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

కాల్వలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

కొమ్ముమూరు కెనాల్ లో స్థానిక బాలికల హై స్కూల్ వద్ద ఇటీవల నిర్మించిన ఫుడ్ బ్రిడ్జ్ పిల్లర్లకు గుర్రపు డెక్క , చెత్త పేరుకుపోయి ఉంది. నీటి ప్రవాహానికి కొట్టుకు వచ్చి చూపరులకు అసహ్యం కలిగిస్తుంది. దీంతో కాలువ పడమటి వైపున నివాస ముంటున్న యువకులు ఆదివారం ఈ చెత్తను అక్కడి నుంచి తొలగించే కార్యక్రమానికి పూనుకున్నారు. కాలువలో నీరు నిండుగా ప్రవహిస్తున్నప్పటికీ కర్రలకు కొంకెలు కట్టి పేరుకుపోయిన వాటిని తొలగిస్తున్నారు . ఎక్కడినుండో కొట్టుకు వచ్చిన చెత్త తమ నివాసాల వద్ద పేరుకుపోతోందని, అందుకే దీనిని తొలగిస్తున్నట్లు ఆ యువకులు చెప్పారు. చెత్త తొలగిస్తున్న యువకులను స్థానికులు అభినందించారు. ఆదివారం కొమ్ముమూరు కాలువలో 30 60 క్యూసెక్కుల నీరు ప్రవహించింది.

కాలువలో చెత్త తొలగిస్తున్న యువకులు

కేన్సర్ నిర్ధారణ శిబిరంలో పాల్గొని సేవలందించిన బృందం

230 మందికి కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

గ్రామీణ ప్రాంతంలో కేన్సర్ వ్యాధి భయంతో భయపడే ప్రజలకు ధైర్యాన్ని చెబుతూ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరావు స్ఫూర్తితో పెదనందిపాడులో ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు, సంఘసంస్కర్త రావి శివరామకృష్ణయ్య అన్నారు. హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ ,రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో పెదనందిపాడు కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వాహకులు కుర్రా హరిబాబు, రావి శివరామకృష్ణయ్య, లావు శ్రీనివాసరావు, ఎల్. టి. ప్రసాద్ ప్రారంభించారు. కేన్సర్ హాస్పిటల్ వైద్యులు శ్రావణికుమారి, సులోచనరాణి, సుమన, రవిశంకర్, పదహారు మంది సిబ్బందితో కలిసి 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు క్యాంపు కోఆర్డినేటర్ ఆదిత్య తెలిపారు గ్రామీణ ప్రాంతంలో ఇంతమంది ఈ పరీక్షల్లో పాల్గొనడం పై ఎంతో కషి చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య, ఎన్సిసి అధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాస్, అరవపల్లి కృష్ణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎన్ శివప్రసాద్, కొలా సాంబశివరావు, కె. వి సాయిప్రసాద్. వై రమణయ్య, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న నిర్వాహక బృందం

మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి

మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఓంకార్ ప్రసాద్ సన్మాన సభ ఆదివారం స్థానిక ముత్తింశెట్టివారిపాలెంలోని పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ, బాల్య మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు జె నరసింహారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ ప్రసాద్ క్రమశిక్షణ, నిబద్ధతతో ఉన్నత స్థాయికి చేరారని కొనియాడారు. మానవతా సంస్థ చైర్మన్ డాక్టర్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ ఏ పని నైనా ఎంతో బాధ్యతతో నిర్వహించే ప్రసాద్ మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జీవీఎస్ రామకష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్, వజ్రాల రామలింగాచారి, మొవ్వ సత్యనారాయణ, జొన్నాదుల వెంకటేశ్వరరావు, జె మహేష్, ఆర్ బ్రహ్మం, ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనశైలితో గుండె జబ్బులు దూరం

ప్రజాశక్తి-గుంటూరు

రక్తపోటు, మధుమేహం అదుపులో ఉంచుకుని మంచి జీవనశైలిని అనుసరిస్తే గుండె సంబంధిత సమస్యలు దూరంగా ఉంటాయని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.హేమసుందర్ అన్నారు. ఆదివారం అరండల్‌పేట అవగాహన కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సభలో శ్రేష్ట హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హేమసుందర్ మాట్లాడుతూ ఒకప్పుడూ గుండె సమస్యలు పెద్దవారిలోనే ఎక్కువగా చూసే వాళ్లమని, కానీ ప్రస్తుతం శ్రమలేని జీవన విధానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, ఇతర అనారోగ్య సమస్యల వల్ల చిన్న వయసు వారిలోనూ గుండెకు సమస్యలు చూస్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ వ్యాయామం చేయాలన్నారు. జీవన శైలిలో మార్పులు చేసుకుంటే గుండె సమస్యలకు దూరంగా ఉండొచ్చున్నారు.

గుండె సంబంధిత సమస్యలు ఎప్పుడైనా గమ నిస్తే వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించాలన్నారు. ఆహారంలో సాచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉన్న ఆహారం తీసుకుంటే గుండెకు మంచిదని అలా కాకుండా అన్‌సాట్యురేటెడ్ ఫ్యాట్స్ ఉన్న ఆహారం తీసుకుంటే రక్తనాళాలలో పూడికలు ఏర్పడి గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయన్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు చాతిలో నొప్పిగా అనిపించినప్పుడు అది గ్యాస్ వల్ల వచ్చిన నొప్పి అని అపోహ చెందకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదిం చాలన్నారు. పొట్ట భాగంలో కొవ్వు ఎక్కువగా ఉంటే చాలా ప్రమాదం అన్నారు. మధుమేహాన్ని అదుపులో ఉంచుకోని పక్షంలో గుండెకు సంబంధించిన రక్తనాళాలు సన్నబడి గుండెకు రక్త సరఫరా సరిగా అవ్వక గుండెకు సంబం ధించిన సమస్యలు తలెత్తుతాయి అన్నారు. ఒక్కో సందర్భంలో కేవలం ఈసీజీ, ఎకో పరీక్షలలో గుండె జబ్బు అర్థం కాదని, అందువల్ల టిఎంటి పరీక్ష నిర్వహించి గుం డెకు ఒత్తిడి కలిగించటం ద్వారా నిర్ధారించొచ్చని తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ హేమసుందర్

నూనె వస్తువులు ఎక్కువగా తినడం, కొవ్వు కలిగిన పదార్థాలు తీసుకోవడం, ధూమపానం, మద్యపానం, గుట్కా లాంటి దుర్వ్యసనాలకు వల్ల కూడా గుండె జబ్బులు వస్తున్నా యన్నారు. కనుక, ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ, పౌష్టికాహారం సమయానికి తీసుకుంటూ, దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం అవగాహన సభ్యులు డాక్టర్ హేమసుందర్‌ను సత్కరించారు. సమా వేశానికి టవి సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, ఆర్.రామచంద్రరావు, ఫణి కుమార్, వివి సత్యనారాయణ ప్రసంగించారు.

సమాజ సేవకే 'యంగ్ జనరేషన్ టీమ్'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

యంగ్ జనరేషన్ టీం అధ్యక్షుడు సాదిక్ ఆధ్వర్యంలో వద్దులకు ట్రై సైకిళ్ళు, తోపుడు బండి ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక లింగరావు సెంటర్లో ఆదివారం ఆకు కూరలు విక్రయించే నాగేశ్వరరావు, లక్ష్మీ వృద్ధ దంపతులకు తోపుడు బండి, అలాగే, మరో ఇద్దరికి ట్రై సైకిళ్ళు పంపిణీ చేసినట్లు సాదిక్ వెల్లడించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాథలు, వృద్ధులు, అవయవ లోపాలు కలిగిన వారిని ఆదుకోవడంలో యంగ్ జనరేషన్ టీం సంతృప్తి పొందుతుందని తెలిపారు. రాష్ట్రంలో సోషల్ యాక్టివిస్ట్‌గా ఎన్ని సత్కారాలు పొందినా నిరుపేదలును ఆదుకోవడంలో పొందే సంతృప్తి ఎందులో ఉండదని చెప్పారు. దాతలు సహాయంతో సేకరించే విరాళాలతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో న్యాయవాది, జనసేన నాయకులు హరిదాసు గౌరీ శంకర్, సుబ్రహ్మణ్యం, శివ కౌశిక్, ఆలపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతులకు తోపుడు బండి పంపిణీ చేస్తున్న యంగ్ జనరేషన్ టీమ్ సభ్యులు

జాతీయ సమ్మేళనాలు జయప్రదం కోసం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

ఎఐటియుసి జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం గాంధీనగర్‌లోని సంఘ కార్యాలయంలో సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 1,2,3 తేదీలలో విశాఖపట్నం ఉక్కు నగరంలో జాతీయ సమ్మేళనాలు జరుగుతాయన్నారు. కార్మిక కర్షక ప్రజాసంఘాలు పాల్గొనే సభలను జయప్రదం చేయాలని అనుకోరారు. సభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు యస్ గురుబ్రహ్మం అధ్యక్షత వహించగా కార్యదర్శి హనుమంతరావు, బొల్లి ముంత కష్ణ, పరుచూరి వెంకటేశ్వరరావు, ఐ రాజేష్ కన్నా, ఇ విజయ్ కుమార్, కె మహేష్, ఎస్ అనిల్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఐటియుసి జిల్లా నాయకులు

విద్యుత్ బిల్లులను ఇకపై పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా చెల్లించొచ్చు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎపిసిపిడిసిఎల్ విద్యుత్ బిల్లులలను ఇకపై పేటిఎం, గూగుల్ పే, ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చని తెనాలి డివిజన్ విద్యుత్ శాఖ ఈఈ వివి చిరంజీవి ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. బిల్లులను సకాలంలో చెల్లించి అధికారులకు సహకరించాలని వినియోగదారులను కోరారు.

వాష్ బేసిన్, నీటి పంపులను ప్రారంభిస్తున్న సి కె విద్యాసంస్థల పూర్వ విద్యార్థి, విద్యాసంస్థల ప్రతినిధులు

సికె హైస్కూలుకు పంపులు,వాష్ బేసిన్ సౌకర్యం

ప్రజాశక్తి-మంగళగిరి

సికె హైస్కూలులో విద్యార్థులు తమ భోజనం క్యారేజీ పాత్రలు శుభ్రం చేసుకోవడం కోసం ప్రత్యేకంగా ఒక వాష్ బేసిన్, నీటి పంపులు, దానికి ప్లాట్ ఫాం వసతి సౌకర్యాలను స్కూల్ కమిటీ కరెస్పాండెంటు చింతక్రింది కనకయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సెక్రటరీ జంజనం పాండురంగారావు, కమిటి మెంబరు దామర్ల కుబేర స్వామి పాల్గొన్నారు. నీటి కుళాయి వసతిని ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థి దామర్ల శంకర శ్రీనివాసరావును వారి తోటి సహాధ్యాయులు సత్కరించారు. 1982 పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ తరపున వారి ప్రతినిధులు రావెల శ్రీనివాసరావు, తాడికొండ తిరుమల రావు, ఇంటెలిజెన్స్ సి.ఐ దేవుళ్ళ పుల్లయ్య, విక్రమ్ రెడ్డి, ఇంజమూరి నరేంద్ర, సీతారామ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు వాకా మాధవరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్దార్ గౌతు లచ్చన్న గౌడ కమ్యూనిటీ హాలులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులు వాకా రామ్ గోపాల్ గౌడ్ పాల్గొని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకా రామ్ గోపాల్ గౌడ్ , నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షుడు వాకా మాధవరావు మాట్లాడుతూ సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొఘల్ పాలకుల దౌర్జన్యాలకు, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఛత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. మహనీయులు ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటుపడ్డారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల కాశయ్య, ఎనుముల నరసింహారావు, తాత కోటయ్య, తాత సాంబశివరావు, పాగోలు శ్రీనివాసరావు, పంది దుర్గారావు, పాగోలు సాయి, పలగాని భాను కుమార్, విద్యారినీవిద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలకు పండ్లు, స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి జర్నలిస్టుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) అలుపెరుగని పోరాటం చేస్తోందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ అన్నారు. 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కాజలోని ఆమోదిని బాలికల అనాధ శరణాలయంలో పండ్లు, స్వీట్లు, స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చందు జనార్ధన్ ముఖ్య అతి థిగా హాజరై పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో షేక్ ఎన్ మీరా, ఓ.మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యమాలు

- విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణ కాకుండా కాపాడుకోవాలి
- ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అధ్యయనం, పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాల కోసం 1970లో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేస్తోందని, ఈ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా ప్లీనరీ సమావేశం ఆదివారం జరిగింది. కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బీభత్సంలో మృతులు, కలకత్తాలో హత్యాచారానికి గురైన వైద్యవిద్యార్థినికి సంతాపం తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో గత ప్రభుత్వం పలు విద్యార్థి వ్యతిరేక మార్పులు చేసిందన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణతోపాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందడమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలని, జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో సంక్షేమ హాస్టల్లో నిర్మాణం చేపట్టాలని, నియోజకవర్గ కేంద్రాలలో ఐటిఐ కళాశాల, డిగ్రీ, ఇంటర్ కళాశాల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సమావేశంలో 12 మందితో పల్నాడు జిల్లా నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కోట సాయికుమార్ కో-కన్వీనర్ అమూల్య, కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా నరేంద్ర, రోహిత్, షాదుల్లా, విక్రమ్, గంగాధర్, రామకృష్ణ, గణేష్, ప్రసాద్, గోవింద్, సత్తిబాబు ఎన్నికయ్యారు. సాయికుమార్ మాట్లాడుతూ నేటి విద్యా విధానంలో మూఢ విశ్వాసాలతో విద్యను ధ్వంసం చేసే ప్రయత్నం జరుగుతోందని, దీన్ని వ్యతిరేకించాలని చెప్పారు. విద్యను కార్పొరేటికరణ, కాషాయకరణ నుండి కాపాడుకునేందుకు ఎస్ఎఫ్ఐ మరింతగా పోరాడుతుందని ఉద్ఘాటించారు.

20న అడిగోపుల వెంకటరత్నం సంస్మరణ సభ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అభ్యుదయ కవి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేసిన అడిగోపుల వెంకటరత్నం సంస్మరణ సభను ఈనెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు తెలుగు మరియు ప్రాచ్య భాష విభాగం, పెన్షనర్స్ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్‌రావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూప రాణి, ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి, ఎన్.రంగయ్య, రావెల సాంబశివరావు, సిఎస్ఎన్ రాజు, వాసా మాణిక్యాలరావు, డాక్టర్ ఎన్‌వి ష్ణారావు హాజరుకానున్నారని చెప్పారు.

గోరంట్ల రిజర్వాయర్ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని గోరంట్ల కొండపై రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రజాప్రయోజనాల దష్ట్యా యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గోరంట్ల కొండమీద నిర్మాణ పనులు నిలిచిన రిజర్వాయర్‌ని కమిషనర్ ఆదివారం పరిశీలించి సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు ఆదేశాలిచ్చారు. జిఎంసిలో విలీనమైన గ్రామాలకు తాగునీరు అందించే గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు తక్షణమే పున:ప్రారంభించాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. పనులు ప్రారంభించిన తర్వాత బిల్లులు బకాయిల చెల్లింపునకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. పనులు వేగంగా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనంతరం కొండ పక్కన ఉన్న కొండ బజార్‌లో ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కమిషనర్ ప్రజలు చెప్పిన సమస్యల్లో తాగునీటి సమస్యను తక్షణం పరిష్కారం చేయాలని ఏఈని ఆదేశించారు. వీధి దీపాల మరమ్మతులు, పైప్‌లైన్ లీకులు కూడా రెండ్రోజుల్లో చేపట్టాలన్నారు. డ్రెయిన్‌ల నిర్మాణం టెండర్ దశలో ఉన్నందున పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కొండ దగ్గరలోని క్రిస్టియన్ శ్మశాన వాటిక లోలెవల్‌లో ఉందని ప్రజలు తెలియచేయగా నగరంలో రోడ్ల విస్తరణ సమయంలో వచ్చే మెటీరియల్, భవన నిర్మాణ మెటీరియల్‌తో శ్మశానంలో లెవల్ చేయాలన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులు వస్తున్నాయని, సదరు యజమానులకు వెంటనే స్థలాలను శుభ్రం చేసుకోవాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు ఇవ్వాలని శానిటరీ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు.పర్యటనలో ఎస్ఈ శ్యాంసుందర్, డిఈఈ హనీఫ్, సతీష్, ఏఈ అనూష, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, కార్పొరేటర్ బాలాజీ, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి పక్కా ప్రణాళికలు

సిద్ధం చేయాలని కమిషనర్‌కు కేంద్ర మంత్రి ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నగరాభివద్ధిపై పూర్తి దృష్టి సారించాలని, రోడ్ల ప్యాచ్ వర్క్‌లు, పారిశుధ్య సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కార్పొరేషన్ కమిషనర్‌కు కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. కార్పొరేషన్ పై ఉన్న వ్యయభారం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గుంటూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన్ను కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం కలిశారు. నగరంలోని పలు సమస్యలను ఇద్దరూ చర్చించారు. రెవెన్యూ వసూళ్లకు ఎదురవుతున్న ఇబ్బందులపై పలు వివరాలను మంత్రికి కమిషనర్ వివరించారు. కార్పొరేషన్ పై పడుతున్న రెవెన్యూ భారాన్ని తగ్గించి, జిఎంసికి రావాల్సిన ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలని కమిషనర్‌కు మంత్రి సూచించారు. ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ వంటి పలు సుందరీకరణ కార్యక్రమాలను కూడా చేపట్టాలని, రాబోయే 1-2 వారాల్లో పక్కా ప్రణాళికలను సిద్ధంగా చేయాలని చెప్పారు. కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ తాను ఇప్పటికే కొన్ని ప్రణాళికలు సిద్ధం చేశానని, రోజుల వ్యవధిలోనే ఆ ప్రణాళికలను అమలు చేస్తామని చెప్పారు.

ప్రైవేటీకరణ ప్రతిపాదనలు లేవు

- సిటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు మెరుగు
- త్వరలో మాతాశిశుసంరక్షణ కేంద్రం పనులు పూర్తి
- ప్రజాశక్తితో జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో వైద్య సేవలు ప్రైవేటు సంస్థల అధీనంలో జరగనున్నాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ తెలిపారు. ఆస్పత్రిలో ప్రస్తుతం దాతల సహాకారంతో మౌలిక వసతుల కల్పన జరుగుతోందని, అంతేగాని సేవల విషయంలో పూర్తిగా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జరుగుతాయన్న ఆయన ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు తెలిపారు.

వైద్య కళాశాలలు, ఆస్పత్రుల్లో ప్రైవేటీకరణ చేస్తారా?

ఇది కేవలం ప్రచారం, ఊహాగానాలు మాత్రమే. పుకార్లను నమ్మవద్దు. ప్రభుత్వ ఆజమాయిషీలోనే అన్ని వైద్యసేవలు సమర్ధవంతంగా సాగుతున్నాయి. ఎటువంటి ఇబ్బందీ లేదు. ఆస్పత్రిలో రోగులకు, ఉద్యోగులు, వైద్యులకు కూడా తగిన వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నాం. వార్డులతో పాటు ఒపి సేవల్లో కూడా సీనియర్ వైద్యులను అందుబాటులో ఉంటున్నారు.

కిడ్నీ రోగులకు అందిస్తున్న చికిత్సలు?

ప్రభుత్వ ఆసుపత్రిలో నెఫ్రాలజీ వార్డులో కిడ్నీ రోగులకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందుతున్నాయి. నెఫ్రాలజీ వార్డులో రక్తాన్ని శుద్ధి చేసే 5 డయాలసిస్ పరికరాలను అందుబాటులో ఉన్నాయి. అవసరమైన రోగులకు డయాలసీస్ చేస్తున్నాం.

సిటీస్కాన్, ఎంఆర్ఐ సేవలు?

జిజిహెచ్‌లో ఇటీవల రెండో సిటీస్కాన్ మిషన్ ప్రారంభమైంది. నాట్కో యూనిట్‌లో దీనిని కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో రెండు సిటీస్కాన్ మిషన్‌లను రోగులకు సేవలు అందిస్తున్నాయి. ఎంఆర్ఐ స్కాన్ కూడా పూర్తిగా రోగులకు ఉపయోగపడుతుంది. ఎటువంటిసాంకేతిక ఇబ్బందులూ లేవు.

కోల్‌కత్తా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటన నేపథ్యంలో వైద్యుల సమ్మె ప్రభావం?

ఈ ఘటన అత్యంత దారుణం, అందరినీ కలవరపర్చిన అమానుష ఘటన. హత్యకు గురైన వైద్య విద్యార్థినికి సంఘీభావంతో ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ ఘటనకు నిరసనగా ఒకరోజు సమ్మె చేశారు. కానీ ఎక్కడా రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నాం. శనివారం కూడా 1700 మంది రోగులు ఒపిలో చికిత్సలు పొందారు.

అత్యవసర విభాగంలో సౌకర్యాలు?

ఆస్పత్రిలో అత్యవసర చికిత్స కోసం వచ్చే వారికి అందుబాటులో ఐసియూ యూనిట్ ఏర్పాటు చేశాం. బ్లడ్ బ్యాంకు, ఆపరేషన్ థియేటర్లను రోగులకు, వారి అటెండెంట్‌లకు చేరువగా తీసుకువచ్చాం. ఓపీ స్లిప్ కోసం ఎక్కువ సేపు నిలబడకుండా, తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశాం. రోగుల సహాయకులు కష్టాలు పడుతున్న సందర్భాలు చూసి వారికి వసతి కల్పించాం. పేషంట్లు ఎక్కువ మంది వస్తుండటం తో నాలుగో మందుల కౌంటర్‌ను ప్రారంభించాం. జనరల్ మెడిసిన్ విభాగంలో స్ట్రెచర్ పై రోగులు ఎక్కువ సేపు ఉంచకుండా చర్యలు చేపట్టాం. క్యాజువాలిటీలో అత్యవసర రోగులకు గతంలో ఉన్న మైనర్ థియేటర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చాం. వీటితో మరో రెండు థియేటర్లను ప్రారంభించాం. ఇప్పుడు ఆధునిక పరికరాలు అందుబాటులో తీసుకుని వచ్చాం. అత్యవసర విభాగంలో 24 గంటల వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చాం.

మాతా శిశుసంరక్షణ కేంద్ర ఎప్పటికి పూర్తవుతుంది?

రూ.86 కోట్లతో చేపట్టిన మాత శిశువు సంరక్షణ కేంద్రం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వచ్చే మార్చి నాటికి పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి